# పన్ను కట్టరు.. నోటీసులకు స్పందించరు!



- సోలార్ విద్యుత్ ఉత్పత్తి యాజమాన్యం నిర్వాకం..
- నెలలు గడుస్తున్నా పన్ను చెల్లింపులో జాప్యం
- నోటీసులు ఇచ్చినా స్పందన కరవు
- సోలార్ కేంద్రానికి వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు
- లోపలికి అనుమతించని యాజమానయం

**టేక్మాల్, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):** టేక్మాల్ మండలంలో సూర్యరశ్మితో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పి గ్రామ పంచాయతీలకు గత ఎనిమిదేళ్లుగా సోలార్ ప్లాంట్లు పన్ను ఎగవేస్తూ, రెవెన్యూ రికార్డుల్లో సైతం సోలార్ కు సంబంధించిన వివరాలను ఎందుకు ఉంచలేదు. ఎందుకు లేదు? సోలార్లో మంజూర్ లో అంతులేని అవినీతి జరిగిందని పలు పత్రిక కథనాల్లో వెలువడిన కథనాలకు సంబంధిత అధికారులు స్పందించారు. మెదక్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్, హసనమహ్మద్ పల్లి, ఎల్లంపల్లి, అచ్చన్నపల్లి, మాల్కపూర్, వల్యంచ, కోరంపల్లి, ఎలకుర్తి, సాలోజిపల్లి, గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు సోలార్ ప్లాంట్లను సందర్శించి వారికి నోటీసులు అందజేసిన విషయం తెల్సిందే. సోలార్ అనుమతులు, కంపెనీలకు సంబంధించిన పత్రాలను అందజేయాలని నోటీస్ లో పేర్కొన్నారు. తాము వన్ను కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సోలార్ యాజమాన్యానికి నోటీసులిచ్చి 8 నెలలు కావోస్తున్న సంబంధిత సోలార్ ప్లాంట్ల యజమాన్యం ఉలుకు పలుకు లేక పోవడంతో పన్నుల చెల్లింపు విషయాన్ని తెలుసుకునేందుకు గాను శుక్రవారం టేక్మాల్ మేజర్ గ్రామపంచాయితీ కార్యదర్శి రాకేష్,హసన్మహ్మద్ పల్లి, కార్యదర్శి నాగరత్నంలు ఎల్లంపల్లి సోలార్లోకి వెళ్లగా లోపలికి అనుమతి లేదని సోలార్ సిబ్బంది వెనక్కి పంపించారు. ఎందుకు లోపలికి ఎందుకు పంపరని సోలార్ సిబ్బందిని గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రశ్నించారు. వారం పదిరోజుల్లో లీగల్ టీంతో వచ్చి ఇందుకు సంబంధించిన ట్యాక్స్ ను చెల్లిస్తారు. అంటూ పంపించినట్లు తెలిసింది. ఈ విషయంపై జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి..



# పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం..!



- దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి..
- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ.., పరిమిత వేగంలో ప్రయాణించండి..
- మద్యం సేవించి వాహనం నడపరాదు.. రాత్రి పూట డ్రైవింగ్‌లో < ప్రత్యేక శ్రద్ధ వహించండి.
- పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (సిరి న్యూస్):** దసరా పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు, ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా గుర్తించడానికి వీలుగా ఉంటుంది.